July 4, 2013 22:59:19

ఆంధ్రజ్యోతి
మా అక్షరం మీ ఆయుధం

+157470 ✖

తాజా వార్తలు
Home | ముఖ్యాంశాలు | రాష్ట్రీయం | జాతీయం | అంతర్జాతీయం | బిజినెస్ | క్రీడా జ్యోతి | ఫొటోగ్యాలరీ | e-పేపర్
నవ్య | ఆదివారం | సంపాదకీయం | చిత్ర జ్యోతి | దిక్సూచి | సకల | చింతన | వివిధ | ప్రవాస







Share | Tweet 0 | Share 0 | Like 0

# తెలుగు సంబరాల్లో బాలయ్య, బాలు, కీరవాణి, కాజల్

July 04, 2013

**తరలిరానున్న తెలుగు అతిరథ మహారథులు**



అమెరికాలో తెలుగువారిని ఒక్కటి చేసే ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్.. అమెరికాలో తెలుగు సంబరాల కోసం శర వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. డాలస్ లో జులై 4 నుంచి 6 వ తేదీవరకు మూడు రోజుల పాటు.. అమెరికాలో ఉండే తెలుగువారికి అంతులేని ఆనందాలు పంచేందుకు సంబరాల కమిటీ సర్వం సిద్ధం చేస్తోంది. నందమూరి నట సింహం బాలక్రిష్ణ,కాజల్, నిషా, ఇలా ఎందరో సినీ ప్రముఖులు నాట్స్ సంబరాలకు విచ్చేస్తున్నారు. వీరితో పాటు.. కామెడీ స్టార్ ఆలీ.. కోన వెంకట్ , నిర్మాత సాయి కొర్రపాటి.. ఇలా ఎందరో సినీ దిగ్గజాలు సంబరాలకు తరలివస్తున్నారు. సినిమా నిర్మాణంపై సదస్సులు, వ్యాపార మెళుకువలపై చర్చా కార్యక్రమం, ఆధ్యాత్మిక సమ్మేళనం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలతో అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేందుకు నాట్స్ ఏర్పాట్లు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ స్పీకర్ నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రానున్నారు. అమెరికాలో తొలిసారిగా ఈటీవీ పాడుతా తీయగా..నిర్వహించిన బాలు.. నాట్స్ సంబరాల వేదికపై పాడుతా తీయగా ఫైనల్ నిర్వహించనున్నారు. ఇక కీరవాణి మ్యూజికల్ నైట్.. సంబరాలకు విచ్చేసిన వారిని సంగీత ప్రవాహంలో ముంచెత్తనుంది.. సంబరాలకు వచ్చే తెలుగు ప్రముఖుల జాబితా కూడా పెరిగింది. స్వామి గణపతి సచ్చదానంద స్వామి చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈ సంబరాల్లో ఇంకా స్వామి పరిపూర్ణనంద, శ్రీ మాత శివ చైతన్యానంద , శ్రీ రాజారావు అడుసుమిల్లి, శ్రీ,మోహన్ జాదవ్, డా. సంతోష్ కుమార్ లు తమ ఆధ్యాత్మిక సందేశాలను ఇవ్వనున్నారు. శ్రీ. P. V. V. రామరాజు (ఆర్థిక మంత్రిత్వ శాఖ సలహాదారు, ఆఫ్ఘనిస్తాన్), మహేర్ మానో (మేయర్,సిటీ అఫ్ ఫ్రిస్కో),బెత్ వాన్ డుయనే (మేయర్ సిటీ అఫ్ ఇర్వింగ్),సెనేటర్ జాన్ కోర్నిన్ (US సెనేటర్ టెక్సాస్) వంటి ప్రముఖులు విఛెయనున్నారు.

ఇక కొత్తగా మా టీవీ సూపర్ సింగర్ అంజనా సౌమ్య, నటి సంజనా, యాంకర్ సుమ కనకాల కూడా సంబరాల్లో పాల్గొంటున్నారు.. ఇక నాట్స్ సంబరాల్లో భాగంగా నిర్వహించిన అనేక ఆటల పోటీల్లో విజేతలకు సంబరాల వేదికపై బహుమతులు అందించనున్నారు. మ్యాథ్స్ చాలెంజ్ విజేతలకు కూడా సంబరాల వేదికపైనే బహుమతులు ప్రదానం ఉంటుందని నాట్స్ తెలిపింది. అమెరికాలో ఉండే తెలుగువారు ఎంతో సాధన చేసి సంబరాల వేదికపై ఎన్నో కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు. వాటిలో ముఖ్యంగా స్వరవేదం, నాదమ్రుతవర్షిణి, రేలారేరేలా, సరిగంచు చీర, బాలగానమ్రుతం, మన పండుగల ఇలా ఎన్నో ఉన్నాయి.





+514 ✖

## RELATED NEWS

- తెలుగు సంబరాల్లో బాలయ్య, బాలు, కీరవాణి, కాజల్
- 'ఉత్తరాఖండ్ వరద బాధితులను ఆదుకుందాం'
- లండన్‌లో "విశాలాంధ్ర మహా రభస" పుస్తక ఆవిష్కరణ
- అమెరికా తెలుగు సంబరాలలో నాట్స్ సాహిత్య సౌరభం
- ఎన్ఆర్ఐలు రాజకీయాలలోకి రావాలి : టీడీపీ ఎంపీ మోదుగుల

More Articles...

## HEADLINES

- తెలంగాణ ఇస్తే, సీమ రాష్ట్రం ప్రకటించాలి : బైరెడ్డి
- సీనియర్ల సేవలను ఉపయోగించుకుంటాం : బొత్స
- త్వరలో తెలంగాణ యాత్ర : కోదండరాం
- ప్రసాదంను నిమ్సుకు తరలించాలి : వరవరరావు
- ప్రజలను ఆకట్టుకునేందుకే ఆర్డినెన్స్ : రాజ్‌నాథ్

More Articles...



Add a comment...

Comment using...

Facebook social plugin

© 2013 AndhraJyothy. All rights reserved.

Powered By dexter labs

### Basic Links

Home
e-Paper
About Us
Contact Us
Advertisement Tariff
Featured Articles
Sitemap

### Category Links

Business
Chintana
Cinema News
Diksoochi
Editorial
Headlines
International News
National News
Pravasa
Photo Gallery
Sports News
State News
Sakala
Vividha

### ElseWhere

Facebook
Twitter
YouTube